# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.08/2026

తేది. 26-08-2026

డియర్ కామ్రేడ్స్.



## రాఖీ పూర్ణిమ (రక్షాబంధన్) శుభాకాంక్షలతో....

3వ వేజ్ రివిజన్ మరియు పి.ఆర్.సి. పరిష్కారానికి చివరి దశలో వున్నది. కావున మనందరము కలిసికట్టుగా పోరాడితే సాధించుకుంటాం, ఇది వాస్తవం, ఎందుకంటే 3వ వేజ్ రివిజన్ గూర్చి బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు అప్రూవ్ చేసి డి.ఓ.టి.కి పంపించింది. అదే విధంగా పి.ఆర్.సి. 2 సం॥ల క్రితమే బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు అప్రూవ్ చేసి డాట్‌కు పంపింది. కావున ఇవి రెండు కూడా డాట్‌లోనే ఉన్నవి. ఇప్పుడు డాట్ మరియు కేంద్ర ప్రభుత్వము కొంచెం చొరవ తీసుకుంటే మనం సాధించుకుంటాము. కానీ వారు అఫర్డెబిలిటీ క్లాజ కారణంగా చూపించి పెండింగులో పెట్టుచున్నారు. దాన్ని మినహాయింపు చేయడానికి బి.ఎస్.ఎన్.ఎల్.లో గల యూనియన్లు, అసోసియేషన్లు గొప్పలకు పోకుండా యూనియన్ బేసెస్ చూడకుండా అందరు కలిసి పోరాటం చేస్తే తప్పకుండా సాధించుకుంటాము. ఎన్.ఎఫ్.టి.ఇ.గా మన ప్రధాన కార్యదర్శి గొప్పలకు పోకుండా అన్ని యూనియన్లతో మాట్లాడుతూ ఒకే సమస్యపై పోరాటం చేద్దామని ప్రయత్నాలు చేసి ముందుగా సఫలీకృతులైనారు. దురదృష్ట వశాత్తు 3, 4 సమావేశాల తర్వాత కొందరు వేరే కుంపటిని పెట్టుకొని ఐక్యమత్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఇది మంచి పరిణామం కాదు. ఎందుకంటే డెసెంబర్ 31, 2026 లోగా మనం సాధించుకోక పోతే విపరీత పరిస్థితులు రాగలవు. దీన్ని గ్రహించగలరని విజ్ఞప్తి. ఇప్పుడే 10 సం॥ల కాలం పూర్తి అయ్యింది. మన జీతభత్యాల్లో ఒక రూపాయి కూడా పెరగలేదు. చాలా మంది ఉద్యోగులు స్టాగ్నేషన్లతో ఇంక్రిమెంట్లు లేకుండా పనిచేస్తున్నారు. ఇది అందరిలో ఒక రకమైన నిరాశ నిస్పృహలకు గురి చేసింది, ఇది మంచి పరిణామం కాదు. కానీ సోషల్ మీడియాలలో యూనియన్లు / అసోసియేషన్లు ఏమీ చేయడం లేదని దుమ్మెత్తి పోస్తున్నారు. దీని వలన మన పోరాట పటిమను దెబ్బతీసే విధంగా ప్రయత్నిస్తున్నట్లుగా ఉంది. కావున మీ అందరికి విజ్ఞప్తి ఇంకా 4 నెలలు కాలపరిమితి యున్నది. ఎటువంటి బేషాజాలకు పోకుండా మనమందరం సమిష్టిగా కృషి చేసి 3వ వేజ్ రివిజన్, పి.ఆర్.సి.ని సాధించుకుందాము. అనవసరమైన సోషల్ మీడియాలో రాతలు వ్రాస్తూ మిగిలి యున్న సుమారు 52 వేల మంది బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులను గందర గోళానికి గురిచేయవద్దని విజ్ఞప్తి. తేది. 21-08-2026 న ఎ.యు.ఎ.బి. సమావేశం ఢిల్లీలో జరిగినది. దీనిలో ఇంత వరకు మనం చేసిన కార్యక్రమాలను నెమరు వేసుకున్నారు. వచ్చే నెలలో అనగా సెప్టెంబర్ / అక్టోబర్ నెలలో డాట్ మరియు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి అఫర్డెబిలిటీ క్లాజ్‌ను మినహాయింపు చేయడానికి కార్యక్రమాలు రూపొందించాలని నిర్ణయించారు. దానిలో భాగంగా తిరిగి తేది. 31-08-2026న సమావేశము జరిపి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళడానికి చర్చించబడును. కావున నిరుత్సాహపడకుండా మనమందరము కలిసి ముందుకు కదలాలని విజ్ఞప్తి.

2) తేది. 17-08-2026న హైదరాబాద్ జిల్లా కార్మికులు నిర్మించిన ఎల్.డి.ఆర్. భవనంను మన కేంద్ర నాయకులు కా॥ సి.సింగ్, ప్రధాన కార్యదర్శి మరియు కా॥ సి.కె. మతివానన్, అధ్యక్షులు గార్లు ప్రారంభించారు. హైదరాబాద్ కామ్రెడ్లు కా॥ వి.కె.ముత్తు గారి నాయకత్వంలో సమిష్టిగా పనిచేసి 5 అంతస్తుల భవనమును నిర్మించారు. దేశంలో 372 జిల్లాల్లో హైదరాబాద్ ఒక్కటే ఈ ఘనతను సాధించింది. ఇది ఎన్.ఎఫ్.టి.ఇ. చరిత్రలో స్వర్ణక్షరాలతో లిఖించదగిన ఘట్టం. కా॥ వి.కె. ముత్తు మరియు వారి మిత్ర బృందానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ప్రారంభోత్సవం తరువాత ఆ ప్రదేశములోనే సమావేశం జరిగింది. ఈ సమావేశాలకు వచ్చిన అతిధులందరు హైదరాబాద్ కామ్రేడ్లను వేనోళ్ళతో పొగిడారు.

3) తేది. 18-08-2026న సర్కిల్ ఆఫీస్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. దానిలో మన కేంద్ర నాయకులు కా॥ సి.సింగ్ మరియు కా॥ సి.కె. మతివానన్ గార్లు సమస్యలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సమావేశంలో ఈ నెల 31న పదవీ విరమణ కాబడుతున్న కా॥ బి. సునిత, సీనియర్ అకౌంటెంట్ గారిని జిల్లా యూనియన్ అతిధుల సమక్షములో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశాలకు సి.జి.ఎం. శ్రీ బుంగా రవికుమార్ గారు, శ్రీ నవీన్ కుమార్ పి.జి.ఎం. మరియు శ్రీ రవిప్రసాద్, డి.జి.ఎం. అడ్మిన్ గార్లు కూడా హాజరైనారు.

4) మన రాష్ట్రానికి శ్రీ బుంగా రవికుమార్ గారు సి.జి.ఎం.గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా హైదరాబాద్ జిల్లా పి.జి.ఎం.గా శ్రీ యు. శ్రీనివాస్ గారు పదవీ బాధ్యతలు చేపట్టారు.

5) రీ-స్ట్రక్షరింగ్ పేరుతో ఇప్పుడు పనిచేస్తున్న స్టాఫ్‌ను కుదింపు చేయాలని ప్రయత్నాలు మొదలైనాయి. ఇది మన రాష్ట్రంలోనే కాదు. దేశం మొత్తంలో ఈ పద్ధతిని చేయాలని బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఏకపక్షంగా నిర్ణయించింది. బి.ఎస్.ఎన్.ఎల్. అభివృద్ధికి మనం అడ్డురాము. కానీ కారణాలు లేకుండా పనిచేస్తున్న స్టాఫ్‌ను భయభ్రాంతులకు గురి చేయుట మంచి పరిస్థితి కాదు. మొదటి వి.ఆర్.ఎస్. తర్వాత 70 వేలకు పైగా ఉద్యోగులు మన సంస్థను విడిచిపెట్టారు. మరియు 1, 2 సంవత్సరాలలో చాలా మంది రిటైర్‌మెంట్ కాబోతున్నారు. ఈ పరిస్థితులలో సిబ్బందిని తగ్గించి ఔట్ సోర్సింగ్ విధానానికి మేనేజ్‌మెంట్ పూనుకొనుట సరియైనది కాదు. నిర్ణయాలు తీసుకునే ముందు అందరితో మాట్లాడి సమస్య లేకుండా చేస్తే మంచిదే.

6) యూనియన్ల గుర్తింపు జనవరి 2027 వరకు పొడిగించారు. ఎన్నికలు ఎప్పుడు జరుపుతామని స్పష్టంగా తెలియజేయడం లేదు.

7) వి.ఆర్.ఎస్. పై చాలా వదంతులు వస్తున్నాయి. కానీ బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఇంతవరకు దాని గురించి ఒక మాట కూడా మాట్లాడడం లేదు. కానీ సోషల్ మీడియాలలో నెలలు, తేదీలతో సహా తెలియజేస్తున్నారు. అది వాళ్ళ విజ్ఞతకే వదిలి వేస్తున్నాము, గుర్తించాలి.

భవదీయుడు,

**విప్లవాభివందనములతో...**

ఎ. రాజమౌళి

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ:తెలంగాణ

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**